
సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు



# చైతన్యరథం

e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 27 సెప్టెంబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 224

పేటీయం కుక్కల్లారా...

# వెన్నుపోటు దారుడెవడు?





వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం



ఉరిశిక్షకు జగన్ అర్హుడు

## సొంతగడ్డకు జగన్ రెడ్డి మరణశాసనం

- కుప్పంను పులివెందుల చేయడమంటే ఇదేనా?
- పుట్టినబిడ్డలు పురిట్లోనే పోతున్న వైనం
- మాతృత్వానికి దూరమవుతున్న మహిళలు
- ఎన్ జిటి చెప్పిన భద్రతాచర్యలు బేఖాతర్!?

తుమ్మలపల్లి యురేనియం కర్మాగార అణు వ్యర్థాల ప్రభావంపై నివేదిక ఇవ్వండి



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

అధికారం కోసం సొంత బాబాయ్‌నే హతమార్చిన రక్త చరిత్రుడు,నరరూప రాక్షసుడు జగన్మోహన్‌రెడ్డి వ్యక్తిగత స్వార్థం కోసం నియోజకవర్గ ప్రజలను బలిపశువులుగా చేసేందుకు సైతం సిద్ధపడ్డారు. పులివెందుల నియోజకవర్గంలో యురేనియం కర్మాగార వ్యర్థాలవల్ల తాగునీరు, సాగు నీరు విషపూరితమై మహిళలు మాతృత్వానికి దూరమవుతున్నా, పుట్టినబిడ్డలు పురిట్లోనే కన్నుమూస్తున్నా కనీసం జగన్ రెడ్డికి కనికరం కూడా లేదు. తుమ్మలపల్లి యురేనియం కర్మాగార కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఎన్ జిటి ఆదేశించినా పట్టించుకున్న పాపానపోలేదు.

4

తిరుమలలో నేడు

శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



పెద్ద శేషవాహనం

ఇంద్రకీలాద్రిపై నేడు

శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి

బొంకుడు మాని

## ఎయిమ్స్‌కి నీళ్లివ్వండి జగన్!



5

పదవులు, పట్టు చీరలకు

## పదవులు అమ్ముకున్న చరిత్ర నీది!

నోరు అదుపులో పెట్టుకోకపోతే కర్రు కాల్చి వాత పెడతాం..

లక్ష్మీపార్వతికి తెలుగు మహిళా నేతల హెచ్చరిక



8



7

జగన్ ప్రతిపాదించారు..

## లపాకి శునకానందం!

- ఎన్టీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు

# మహాపురుషుడి మైలురాళ్లు



## క్యాపిటేషన్ ఫీజు

ఉన్నత విద్యా కళాశాలలో
ఉన్న క్యాపిటేషన్ ఫీజు
విధానాన్ని రద్దు చేసి
పేదలకు ఉన్నత విద్యను
చేరువ చేసిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### అందరూ చదవాలి..
### అందరూ ఎదగాలి

ప్రతి గ్రామంలో కి.మీ.కి
ఒక ప్రాథమిక పాఠశాల,
3 కి.మీ. ఒక ప్రాథమికోన్నత
పాఠశాల, 5 కి.మీ.
ఒక ఉన్నత పాఠశాల
నెలకొల్పారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్




# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 19-12-2017
స్థలం : అనంతపురం జిల్లా, ధర్మవరం
హామీ : ఎస్సీ, ఎస్టీలు కరెంటు బిల్లులు కట్టక్కర్లేదు

100 95% హామీల అమలు అంటే ఇదేనా?



ఎస్సీ, ఎస్టీలు
విద్యుత్తు బిల్లులు కట్టక్కర్లేదు

నేడు ట్రూఅప్ ఛార్జీలు అంటూ కట్టాల్సిన బిల్లుల కంటే అధికంగా రక్తం పిండి వసూలు చేస్తున్నారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

# సొంతగడ్డకు జగన్ రెడ్డి మరణశాసనం

- కుప్పంను పులివెందుల చేయడం అంటే ఇలాగేనా? • పుట్టినబిడ్డలు పురిట్లోనే పోతున్న వైనం
- మాతృత్వానికి దూరమవుతున్న మహిళలు • ఎన్ జిటి చెప్పిన భద్రతాచర్యలు బేఫికర్!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - కడప)

అధికారం కోసం సొంత బాబాయినే హతమార్చిన రక్తచరితుడు, వరదూవ రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి వ్యక్తిగత స్వార్థం కోసం నియోజకవర్గ ప్రజలను బలి పశువులుగా చేసేందుకు సైతం సిద్ధపడ్డారు. పులివెందుల నియోజకవర్గంలో యురేనియం కర్మాగార వ్యర్థాలవల్ల తాగునీరు, సాగునీరు విషపూరితమై మహిళలు మాతృత్వానికి దూరమవుతున్నా, పుట్టినబిడ్డలు పురిట్లోనే కన్నుమూస్తున్నా కసాయి జగన్ రెడ్డికి కనికరం కూడా లేదు. తుమ్మలపల్లి యురేనియం కర్మాగార కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఎన్ జిటి ఆదేశించినా పట్టించుకున్న పాపానపోలేదు.

కడపజిల్లాలో ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పులివెందులలో అత్యంత ప్రమాదకరమైన యురేనియం కర్మాగారం అక్కడి ప్రజలకు ప్రజలకు శాపంగా మారింది. స్వార్థ ప్రయోజనాల కోసం అత్యంత ప్రమాదకరమైన యురేనియం కర్మాగారాన్ని నాటి ముఖ్యమంత్రి వైఎస్ పులివెందులకు తెగా... నేటి ముఖ్యమంత్రి జగన్ సొంత గడ్డను విషతుల్యం చేస్తూ వేలాది కుటుంబాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యుసిఐఎల్) ఆధ్వర్యంలో వైఎస్ ప్రభుత్వ హయాంలో 2007లో పనులు మొదలు పెట్టి, 2012 నుంచి కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభించారు. కడప జిల్లా వేముల మండలం తుమ్మలపల్లిలో ప్రపంచంలోనే అత్యధిక యురేనియం నిల్వలున్నట్లు గుర్తించి అక్కడ పరిశ్రమ ఏర్పాటుకు ఆగ్రామాల పరిధిలో 2,240 ఎకరాల ప్రైవేటు భూములను సేకరించారు. యురేనియం కర్మాగారం వల్ల భవిష్యత్ లో ఎదురయ్యే సమస్యలను గుర్తించిన తుమ్మలపల్లి, పరిసర గ్రామాల ప్రజలు అప్పట్లో తీవ్రంగా వ్యతిరేకించారు. స్థానికులకు ఉద్యోగాలు, వస్తాయని,దీనివల్లఎటువంటి ప్రమాదం ఉండదని నమ్మబలికి నాటి ముఖ్యమంత్రి వైఎస్ యురేనియం కర్మాగారాన్ని ఏర్పాటు చేయించారు.

## పుట్టినబిడ్డలు పురిట్లోనే పోతున్న వైనం

యురేనియం కర్మాగారం నుంచి వెలువడుతున్న ప్రమాదకర విషరసాయనాల కారణంగా ఈ పరిశ్రమకు చుట్టుపక్కల ఉన్న 7గ్రామాల్లో పుట్టిన బిడ్డలు పుట్టినట్లే అనంతవాయువుల్లో కలిసిపోతున్నారు. ఒకవేళ బతికి బట్టకట్టినా అంగవైకల్యం, తీవ్ర అనారోగ్య సమస్యలతో పుడుతున్నారు. యురేనియం కర్మాగార ప్రభావిత గ్రామాల్లో మహిళలు గర్భందాల్చిన కొద్ది కాలానికే అబార్షన్ అవుతోంది. ఈ గ్రామాల్లో గర్భం దాల్చిన మహిళలు తరచూ గర్భ విచ్ఛిత్తి జరుగుతున్న హృదయ విదారక ఘటనలు చోటు చేసుకుంటున్నా ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోలేదు. చివరకు అక్కడ ప్రజలు విన్నపాలతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జోక్యం చేసుకొని వ్యర్థాలవల్ల జరిగే విపరిణామాలపై నివేదిక ఇవ్వాలని కేంద్ర అణుశక్తి






విభాగాన్ని ఆదేశించింది. ఈ కర్మాగారం నుంచి వెలువడే వ్యర్థాలు నేలలో ఇంకకుండా టెయిల్ పాండ్ కింద 250మైక్రాన్ మందంలో పాలిథిన్ పొర ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఇచ్చిన తూతూమంత్రం నోటీసులు సంబంధిత యాజమాన్యం పట్టించుకోలేదు. రాజకీయ, వ్యాపార ప్రత్యర్థులపైకి ఒంటికాలుతో లేచే జగన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో ఇంతటి ఘోరం జరుగుతున్నా తనకేమీ పట్టనట్టు వ్యవహరించడం అక్కడి ప్రజలను తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది.

## గర్భందాల్చిన వెంటనే ఊళ్లకు దూరంగా!

అక్కడి కలుషిత నీటిని తాగడం, అక్కడ పండిన పంటలను ఆహారంగా తీసుకోవడం వల్ల మహిళలు గర్భం దాల్చలేకపోతున్నారని వైద్యులు ధృవీకరిస్తున్నారు.దీంతో గర్భం దాల్చిన వెంటనే ఈ గ్రామాలకు చెందిన మహిళలను కుటుంబీకులు దూరప్రాంతాలకు తరలించి ప్రసవం తర్వాత మళ్లీ ఇళ్లకు రప్పిస్తున్నారు. చిన్నపిల్లలనుంచి వృద్ధుల వరకు చర్మవ్యాధులకు గురవుతున్నారు. కొందరికి చర్మంపై యాసిడ్ పడినట్లుగా బొబ్బలు వస్తున్నాయి.యురేనియం కాలుష్య ప్రభావం వందల సంవత్సరాలు ఉంటుందని, ఇప్పుడు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్‌లో పెనువిపత్తుగా మారే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంతజరుగుతున్నా ప్రభుత్వంలో చలనంలేకపోగా,పరిశ్రమ విస్తరణకు అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తోంది.ప్రస్తుతం అక్కడ పరిశ్రమ ద్వారా రోజుకు 3వేల టన్నుల యురేనియం ఉత్పత్తి అవుతుండగా, 4 వేలటన్నులకు పెంచాలని యుసిఐఎల్ ప్రయత్నిస్తోంది.

## కాలుష్య నియంత్రణ మండలి ఏంచేస్తోంది?


భూగర్భాన్ని అత్యంత కలుషితం చేస్తున్న యురేనియం శుద్ధి కర్మాగారంపై ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోకూడదని వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూడా ఆగస్టు 7, 2019న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నోటీసులు ఇచ్చారు. అయితే రెండేళ్లయినా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అణుశక్తి నియంత్రణ మండలి ప్రమాణాల ప్రకారం తాగునీటిలో యురేనియం గాఢత పిపిబి (పార్టికల్స్ ఫర్ బిలియన్) 60వరకు ఉండొచ్చు. అయితే తుమ్మలపల్లి, పరిసర ప్రాంతాల్లో 70రెట్లు అధికంగా పిపిబి గాఢత 4000 గా నమోదైంది. మాపల్లెల్లో 10రోజులు ఉండి మేం తాగే నీటిని తాగండి. అప్పుడు మా సమస్య తెలుస్తుంది. మేం తాగే నీటిని అల్యూమినియం పాత్రలో 25రోజులు ఉంచితే రంధ్రాలు పడుతున్నాయి, ఇక మనుషులు ఎలా తట్టుకుంటారు అని 2019 సెప్టెంబర్‌లో నిర్వహించిన విచారణలో బాధిత గ్రామాల ప్రజలు పిసిబి ఎదుట మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకపోయింది. కర్మాగారంలో యురేనియం వెలికితీత, శుద్ధి సందర్భంగా పెద్దఎత్తున వ్యర్థాలు వెలువడి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# బొంకుడుమాని ఎయిమ్స్‌కు నీళ్లివ్వండి జగన్!

**తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు**

అమరావతి: వైద్యరంగంపై సీఎం జగన్ బొంకుడు ప్రకటనలు మాని.... ముందు ఎయిమ్స్ నీటి సమస్యను పరిష్కరించాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు హితవుపలికారు. ఈ మేరకు తాజాగా పత్రికల్లో వచ్చిన వార్తలను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు. రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన మంగళగిరి ఎయిమ్స్‌కు కనీసం నీటి సరఫరా చెయ్యలేని ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? అతి తక్కువ ధరలో పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందించే ఆసుపత్రికి నీళ్లివ్వలేనందుకు ప్రభుత్వం సిగ్గు పడాలి. అసలు వైసీపీ ప్రభుత్వం ఈ మూడున్నరేళ్ల కాలంలో ఎయిమ్స్ కోసం ఏం చేసిందో చెప్పగలదా? నాడు తెలుగుదేశం హయాంలో ఎయిమ్స్ కు భూములు



ఇచ్చి, వసతులు కల్పించి వైద్య సేవలకు ఈ ప్రతిష్ఠాత్మక సంస్థను సిద్ధం చేశాం. అటువంటి సంస్థ పెరిగిన తమ అవసరాల కోసం అదనంగా నీటి వసతులను సమకూర్చాలని లేఖలు రాసినా పరిష్కరించకపోవడం ఈ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం.

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు అన్నీ తామే తెచ్చామని అసెంబ్లీలో సైతం అసత్యాలు చెప్పుకున్న ముఖ్యమంత్రి తానుంటున్న మునిసిపాలిటీ నుంచి ఆసుపత్రికి నీళ్లెందుకు ఇవ్వలేకపోతున్నారు? స్వయంగా కేంద్ర మంత్రులు సైతం నీటి వసతిపై ప్రభుత్వాన్ని ప్రశ్నించినా స్పందించనితీరు ముఖ్యమంత్రి... వైద్య రంగంలో సమూల మార్పులు తన వల్లే అని బొంకుతున్నారు. మీ చేతగానితనం లక్షల మంది ప్రజలకు శాపంగా మారకూడదు. ప్రభుత్వం వెంటనే ఎయిమ్స్‌కు అవసరమైన అన్నిరకాలమౌలిక సదుపాయాలు కల్పించాలని చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

# సొంతగడ్డకు జగన్ రెడ్డి మరణశాసనం


**కాలుష్యం సుద్దులు**

## యురేనియంకు వర్తించవా

**తుమ్మలపల్లిలోని శుద్ధికర్మాగారంలో వ్యర్థాల నిర్వహణకు నీళ్లు**

**చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి స్థానికుల మొర**

**నోటీసులకే పరిమితమవుతున్న పీసీబీ**



### లోపభూయిష్టంగా టెయిల్ పాండ్!

తుమ్మలపల్లిలోని యురేనియం కర్మాగారం వ్యర్థాలను 338 కోట్లతో ఏర్పాటుచేసిన టెయిల్ పాండ్ కు తరలించి అక్కడనుంచి పంపుల్లోకి పంపి శుద్ధిచేసి తిరిగి పరిశ్రమ అవసరాలకే వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో టెయిల్ పాండ్ లో కొంతమేర వ్యర్థాలు పేరుకుపోయి భూమిలో కలిసి భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. నిర్దిష్ట ప్రమాణాలకు లోబడి టెయిల్ పాయింట్ ను ఏర్పాటుచేయకపోవడంతో సమీపంలోని గ్రామాల్లో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. దీనిని నివారించేందుకు టెయిల్ పాండ్ చుట్టూ నిబంధనల మేరకు లైనింగ్ ఏర్పాటు చేసి అడుగు భాగంలో 250 మైక్రాన్ల మందంతో పాలియాథిలిన్ పొర ఏర్పాటుచేయాలని కాలుష్య నియంత్రణ మండలి నోటీసులు ఇచ్చినా పట్టించు కోలేదు.

### అన్నదాత కంట రక్తం కారుతోంది!

యురేనియం కర్మాగారంతో క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులతోపాటు పలురకాలైన చర్మవ్యాధులు వ్యాపించి పలువురు ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. పులివెందుల మండల పరిధిలోని కణంపల్లి, కోట, వేముల మండలం 338 కొట్టాల, తుమ్మలపల్లి, భూమయ్యగారిపల్లి,మబ్బుచింతపల్లి, రాచకుంటపల్లి మొత్తం 7గ్రామాల్లో యురేనియం కర్మాగార కాలుష్య ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. ఈ గ్రామాల్లో బోర్ల ద్వారానే అత్యధికంగా పంటలు సాగుచేస్తుండగా, బోర్లలో నీరు కలుషితమై పంటలు దెబ్బతింటున్నాయి. భూగర్భ జలాలు కలుషితం అవుతుండటంతో 7 గ్రామాల పరిధిలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు భూములను బీళ్లుగా వదిలేస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ప్రజలు యురేనియం శుద్ధి కర్మాగారం కాలుష్యంతో అల్లాడిపోతున్నామని, ప్లాంట్ మూసివేయాలని పలుమార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వంలో స్పందనలేదు. యురేనియం కర్మాగారం కాలుష్యం కారణంగా పులివెందుల నియోజక వర్గ పరిధిలోని 7 గ్రామాల్లో మట్టి, నీరు కలిషితమై పంట ఉత్పత్తులు తినడానికి వీల్లేకుండా కలుషితమవుతున్నాయి.

### కాగితాలకే పరిమితమైన ఎత్తిపోతల పథకం

యురేనియం బాధిత గ్రామాల్లో సాగు, తాగునీటి సరఫరా కోసం 1113కోట్ల రూపాయలతో ఎత్తిపోతల పథకం నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. వేంపల్లె మండలం గిడ్డంగివారిపల్లె వద్ద 2టీఎంసీల సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మించాలి. లింగాల మండలం చిత్రావతి వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మించి అక్కడనుంచి ఎర్రబెల్లి చెరువుకు తద్వారా గిడ్డంగివారిపల్లె వద్ద నిర్మించే జలాశయాన్ని నిర్మించాలని ప్రణాళికలు రూపొందించారు. దీని ద్వారా 7 యురేనియం బాధిత గ్రామాల్లో 10వేల ఎకరాల్లో సూక్ష్మసేద్యం పద్ధతిలో సాగు, తాగునీరు అందించాల్సి ఉంది. అయితే 2021-22, 2022-23 బడ్జెట్లలో ఈ ఎత్తిపోతల పథకానికి ఎటువంటి నిధులు కేటాయించలేదు. రుణాలు సేకరించి పనులు చేపడతామని అధికారులు చెబుతున్నా రాష్ట్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల కారణంగా ఇప్పటి వరకు ఆ దిశగా అడుగులు పడలేదు. ఇటీవల కుప్పం పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి జగన్ కుప్పం నియోజకవర్గాన్ని పులివెందులలా మార్చేస్తానని సెలవిచ్చారు. ముఖ్యమంత్రి పదవిలో ఉండి సొంత నియోజకవర్గ ప్రజలను కాపాడుకోలేని జగన్‌రెడ్డి కుప్పంలో ఏదో ఒరగబెడతానని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ముఖ్యమంత్రికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తుమ్మలపల్లి యురేనియం కర్మాగార బాధిత గ్రామాల ప్రజలను కాపాడాల్సిందిగా తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తోంది.

# ఎన్టీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కుట్ర

- అందులో భాగమే హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు
- జగన్ పైశాచికానందం, లక్ష్మీకి శునకానందం
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు

అమరావతి: ఎన్టీరామారావు కీర్తి ప్రతిష్ఠలను దెబ్బతీసే కుట్రలో భాగమే డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పేరు మార్పు అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చాలన్న జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం సరైనదికాదు. పేరు మార్పుకు సంబంధించి శాసనసభలో చెప్పినవన్నీ అబద్ధాలే. ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని రాష్ట్ర ప్రజలే కాకుండా యావత్ తెలుగు ప్రజానీకం చర్చించుకునే పరిస్థితి ఏర్పడింది. విపరీతంగా బాధపడే దుస్థితిని తీసుకొచ్చారు.



## పైశాచికానందం పొందుతున్న జగన్‌రెడ్డి

యూనివర్సిటీకి ఉన్న ఒక మహాపురుషుడు,యుగపురుషుడి పేరు మార్చి జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారు. జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నాయకులు, లక్ష్మీ పార్వతి లాంటి వాళ్ళు ఇటువంటి దుశ్చర్యకు శునకానందం పొందుతున్నారు.నేడు లక్ష్మీపార్వతి పెట్టిన విలేకరుల సమావేశం అందుకు నిదర్శనం. సీఎం మెడికల్ కాలేజీల నిర్మాణాల గురించి అనేక అబద్ధాలను చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 24 మెడికల్ కాలేజీలను తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడిది. అందులో 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 12 ప్రైవేటువి. తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ కూడా చంద్రబాబు నాయుడు తెచ్చినవే. కేంద్రం నుంచి ప్రతిష్ఠాత్మక ఎయిమ్స్ ను రాష్ట్రానికి తీసుకొచ్చారు. చంద్రబాబు హయాంలో ఎయిమ్స్‌కు మంగళగిరిలో 197 ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన మౌలిక వసతులు కల్పించి పూర్తి సహకారాన్ని అందించారు. దాని నిర్మాణం పూర్తిచేయడానికి ప్రభుత్వం నాడు ఎంతో కృషి చేసింది. కనీసం నీటి సదుపాయం కల్పించకుండా వాళ్లని ఇబ్బంది పెట్టిన ప్రభుత్వం జగన్ రెడ్డిది. అటువంటి వీళ్లు రాష్ట్రంలో 17మెడికల్ కాలేజీలు కడతామనడం హాస్యాస్పదం. ఆ కాలేజీలు పునాదుల దశలోనే ఉన్నాయి. పూర్తి అయిన ఎయిమ్స్‌కు నీటి సదుపాయం కల్పించడంలో ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఈ అంశంపై మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఎయిమ్స్ చంద్రబాబు హయాంలో పూర్తి అయిందని కక్ష సాధింపుకు దిగుతున్నారు. ఇంత నీచమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిని ప్రభుత్వాధినేతగా చూడటం బాధాకరం. ఎయిమ్స్‌కి నీటిని ఇవ్వలేని వారు 17 మెడికల్ కాలేజీలను కడతామంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరు.

## మెడికల్ కాలేజీలు ఎన్ని ఉన్నాయో తెలియని జగన్

రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ఎన్ని ఉన్నాయో తెలియక 11 మెడికల్ కాలేజీలు ఉన్నాయని జగన్ చెబుతున్నారు. ఏ2 విజయసాయిరెడ్డి పార్లమెంటులో మెడికల్ కాలేజీల విషయమై ప్రశ్నిస్తే 2021 డిసెంబర్ 14న 14 మెడికల్ కాలేజీలు ఉన్నాయని కేంద్రం సమాధానం ఇచ్చింది.

రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చే ఉద్దేశంతో హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ 1986లో స్థాపించారు.

నేడు హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా ఉన్న నిమ్స్ కి అప్పుడు అమెరికా నుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావుని రప్పించి డైరెక్టరుగా నియమించారు. నిమ్స్ ఈ స్థాయికి రావడానికి కారకులు ఎన్టీఆర్. వీటన్నింటిని కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి పటిష్ఠమైన వ్యవస్థను సృష్టించిన వ్యక్తి చంద్రబాబు.

### ఎన్టీఆర్ పేరు మార్పు కోసం మార్ఫింగ్ వీడియో ప్రదర్శన

ఎన్టీఆర్ పేరు మార్చడానికి సాక్షి స్టూడియోలో మార్ఫింగ్ చేసి తయారు చేయించిన ఫేక్ వీడియోని అసెంబ్లీలో చూపించారు. ఏబీఎన్ రాధాకృష్ణ ఎన్టీ రామారావు గురించి తప్పుగా మాట్లాడుకుంటున్నట్లు చిత్రీకరించారు. వైఎస్ పేరు పెట్టడానికి మంత్రి, ముఖ్యమంత్రి కలిసి అసెంబ్లీలో తప్పుడు కథనాలు వినిపించారు, చూపించారు. ఎన్టీఆర్ పథకం ఆరోగ్య శ్రీ పథకంగా మారిన విషయం ఏ స్థాయిలో వెళ్లిందనే చర్చ జరుగుతుంటే అకస్మాత్తుగా తప్పుడు కథనాన్ని లేవనెత్తారు. ప్రజల మనసుల్లో నుంచి వాళ్లు చేస్తున్న తప్పుడు పనులను డైవర్ట్ చేయడానికి చేసిన కుట్రే యూనివర్సిటీ పేరు మార్పు. లక్ష్మీ పార్వతి ప్రసంగించిన తీరును ప్రజలందరూ విమర్శిస్తున్నారని నక్కా ఆనందబాబు చెప్పారు.

# దాడిశెట్టి రాజా.. నోరు అదుపులో పెట్టుకో

### మాజీ మంత్రి కేఎస్ జవహర్ హెచ్చరిక

అమరావతి: దాడిశెట్టి రాజా ఒక అజ్ఞాని, పేకాట ఆడటం, ఆడించటం తప్ప ఏమీ తెలియదని మాజీ మంత్రి కేఎస్ జవహర్ మండిపడ్డారు. మీడియాకు సోమవారం ఆయన ఒక వీడియో విడుదల చేశారు. చరిత్ర తెలియని మంత్రులు జగన్ రెడ్డి క్యాబినెట్ లో ఉన్నారని చెప్పారు.

దాడిశెట్టి రాజా మాటలను ముఖ్యమంత్రి సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. అన్న నందమూరి తారక రామారావును కించపరుస్తూ మాట్లాడే దాడిశెట్టి రాజా నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దాడిశెట్టి రాజా తన నోటికి ఏదొస్తే అది మాట్లాడితే ఊరుకోం అని హెచ్చరించారు. నోటిని ఫినాయిల్‌తో శుభ్రం చేసుకోవాలని రాజాకు జవహర్ సలహా ఇచ్చారు. అవాకులు, చవాకులు పేలడం మానాలని చెప్పారు. ఏ ప్రయోజనాలు ఆశించి మహానేత ఎన్టీఆర్‌ను కించపరుస్తూ మాట్లాడుతున్నారో ప్రజలకు తెలుసని చెప్పారు.

ఎన్టీఆర్, రాజశేఖర్‌రెడ్డిలకు పోలికేంటని ప్రశ్నించారు. అసలు పోలిక, సమాన ధర్మం గురించి దాడిశెట్టి రాజాకు తెలుసా అని అడిగారు. ఎన్టీరామారావుకు ఉన్న వ్యక్తిత్వం రాజశేఖర్‌రెడ్డికి లేదని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న ఫ్యాక్షనిస్టు చరిత్ర అన్న నందమూరి తారక రామారావుకు లేదన్నారు. ప్రయోజనాలను ఆశించి మాట్లాడుతున్న దాడిశెట్టి రాజా జగన్ వద్దకు వెళ్లి సాగిలపడాలి లేదా మోకరిల్లాలిగాని అవాకులు, చవాకులు పేలొద్దని హితవు పలికారు. దాడిశెట్టి రాజాకు తన మంత్రిత్వ శాఖపై ఏమాత్రమైన పట్టు లేదని జవహర్ చెప్పారు.



# వడ్డాణాలు, పట్టు చీరలకు

# పదవులు అమ్ముకున్న చరిత్ర నీది!

## వీరగంధంకు వెన్నుపోటు పొడిచిన లపాకీ ♦ నందమూరి, నారా కుటుంబాలను విమర్శిస్తే తాటతీస్తాం

### తెలుగుమహిళ అన్నాబత్తిన జయలక్ష్మీ హెచ్చరిక



అమరావతి: లక్ష్మీ పార్వతి వీరగంధం సుబ్బారావుకు వెన్నుపోటుపొడిచి ఎన్టీరామారావు వద్దకు వచ్చిందని తెలుగుమహిళ గుంటూరు పార్లమెంట్ అధ్యక్షురాలు అన్నాబత్తిన జయలక్ష్మీ మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్టీ రామారావు హెల్త్ యూనివర్సిటీకి పేరుమార్చిన పదిరోజులకు లక్ష్మీపార్వతి మేల్కొని ప్రెస్ మీట్ పెట్టడం ఆమెకు ఎన్టీఆర్‌పై ఎంత ప్రేమ ఉందో తెలుస్తోందన్నారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు జగన్ పంపిన మాయలేడి లక్ష్మీపార్వతి అని చెప్పారు. మాయలేడి(మాయలాడి) చేతిలో పార్టీ నాశనమవకుండా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టినట్లు తెలిపారు. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీని పూల పాన్పుపై నడిపించారన్నారు. ఎన్టీ రామారావు అధికారంలో ఉన్నప్పుడు ముందు లక్ష్మీపార్వతిని దర్శనం చేసుకొని, ఆమెకు బంగారు వడ్డాణమో, బంగారు ఉంగరాలో కానుకలు ఇస్తేగాని ఎన్టీరామారావు దర్శనమయ్యేదికాదని తెలిపారు. వడ్డాణాలు, పట్టు చీరలకు పదవులు అమ్ముకున్న చరిత్ర నీది... నోరు అదుపులో పెట్టుకోకపోతే కట్టు కాల్చి వాత పెడతామని హెచ్చరించారు.

**ఎన్టీఆర్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిన లపాకీ**

ఆమె ఎన్టీరామారావు జీవితంలోకి వచ్చి నందమూరి కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసిందని మండిపడ్డారు. నందమూరి, నారావారి కుటుంబాల గురించి మాట్లాడితే తాట తీస్తామని హెచ్చరించారు. ఇలాగే అవాకులు, చవాకులు పేలుస్తుంటే లక్ష్మీ పార్వతి హీన చరిత్ర గురించి కరపత్రాలు ముద్రించి ఇంటింటికి వెళ్లి పంచుతామని చెప్పారు. లక్ష్మీ పార్వతి వళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. పదవులపై వ్యామోహం వీడాలని సలహా ఇచ్చారు. ఎన్టీరామారావుపై అభిమానమే ఉంటే వైసీపీకి రాజీనామా చేసి ఎన్టీరామారావు హెల్త్ యూనివర్సిటీకి అదే పేరు కొనసాగించేందుకు పోరాడాలని చెప్పారు. అప్పుడే ఎన్టీ రామారావుపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. ప్రపంచానికి తెలుగు జాతి గురించి చెప్పిన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. అలాంటి ఆయన జీవితంలోకి వచ్చి ఆయన మనసును కాకావికలం చేసి, ఆయన ప్రాణాలకే ముప్పు తెచ్చారని నిప్పులు చెరిగారు. లక్ష్మీ పార్వతి చరిత్ర హీనురాలని ఆమె గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదన్న అభిప్రాయాన్ని జయలక్ష్మీ వ్యక్తం చేశారు.

**కట్టుకుంది కలోదిలా వ్యవహరిస్తున్న లపాకీ: ఉషారాణి**

హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీరామారావు పేరును వైసీపీ ప్రభుత్వంమారుస్తుంటే లక్ష్మీపార్వతి కట్టుంది కలోదిలా వ్యవహరించినట్లు తెలుగుమహిళ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు చెన్నుపాటి ఉషారాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీరామారావు వంటి గొప్పవ్యక్తికి కీడు తలపెడుతుంటే లక్ష్మీపార్వతి అంత ప్రశాంతంగా మాట్లాడుతుంటే చెయ్యాల వేదాలు వల్లించినట్లుంద న్నారు. తెలుగువారి ఔన్నత్యాన్ని కాపాడిన ఎన్టీరామారావు పేరు తొలగిస్తుంటే లక్ష్మీపార్వతి ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. పదవీ వ్యామోహంతోనే లక్ష్మీపార్వతి వైసీపీని సమర్థిస్తున్నారని మండిపడ్డారు. వీరగంధం సుబ్బారావును వదిలేసి నందమూరి తారక రామారావును పెళ్లి చేసుకున్నప్పుడే ఆమె హీన చరిత్ర బయటపడిందని ధ్వజమెత్తారు. ప్రజలు లక్ష్మీపార్వతిని అసహ్యించుకుంటున్నట్లు తెలిపారు. వదిలేసి, వదిలిమాలిన మహిళలెవరైనా ఉన్నారంటే అది లక్ష్మీపార్వతేనని విమర్శించారు. లక్ష్మీ పార్వతి ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలని ఉషారాణి డిమాండ్ చేశారు.

**నేతలనితన్ని కప్పిపుచ్చుకునేందుకే తెరముందుకు లపాకీ: గాయత్రి**

జగన్ నేతలనితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే లక్ష్మీ పార్వతిని తెరముందుకు తెచ్చారని టీడీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాయత్రి ధ్వజమెత్తారు. ప్రభుత్వం రాష్ట్రానికి తెచ్చిన అప్పులు, ప్రజలపై మోపిన పన్నుల వివరాలు ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ ఎక్కడ బయట పడతాయోనని లక్ష్మీ పార్వతిచేత మాట్లాడించినట్లు విమర్శించారు.

రాష్ట్రం నుంచి పారిశ్రామికవేత్తలను తరిమి వేయటా చేసింది వైసీపీ కాదా అని ప్రశ్నించారు. టీడీపీని విమర్శించేందుకు దుర్భాషలు చెప్పే లక్ష్మీపార్వతి, బూతు పురాణాలు చెప్పే కొడాలి నానిలే దొరికారా అని ప్రశ్నించారు. మరెవరూ దొరకలేదా అని అడిగారు. వైసీపీ నాయకులకు వారు చేసే అక్రమాలు ఎక్కడ బయటపడతాయో అనేభయం పట్టుకుందన్నారు. టూ రుపీస్, త్రీ రుపీస్ ఆర్టిస్టులతో ప్రెస్ మీట్లు పెట్టించడం వైసీపీ మానాలని గాయత్రి సలహా ఇచ్చారు.

**అన్న పంచనచేరి వెన్నుపోటుపొడిచిన లపాకీ: రిజ్వానా**

లక్ష్మీపార్వతి అన్న ఎన్టీఆర్ పంచన చేరి వెన్నుపోటు పొడిచారని టీడీపీ గుంటూరు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ షేక్ రిజ్వానా మండిపడ్డారు. కృష్ణాజిల్లా, ఎన్టీ రామారావు హెల్త్ యూనివర్సిటీలు లక్ష్మీపార్వతి అబ్బసొత్తా అని ప్రశ్నించారు. లక్ష్మీపార్వతి వైసీపీ చేతిలో కీలుబొమ్మ అని విమర్శించారు.

ప్రతిపేదవాడికి వైద్యం అందించాలనే ఉద్దేశంతో అన్న ఎన్టీ రామారావు పెట్టిన హెల్త్ యూనివర్సిటీకి పేరుమార్చడం అన్యాయమన్నారు. లక్ష్మీపార్వతి హీన చరిత్ర గురించి అందరికీ తెలుసని చెప్పారు. బ్రాందీ షాపులకు భారతి, వైజాగ్‌కు విజయసాయి, విజయవాడకు విజయమ్మ అని పేర్లు పెట్టుకొండిగానీ.. ఎన్టీ రామారావు హెల్త్ యూనివర్సిటీ పేరు మారుస్తామంటే మాత్రం తెలుగుదేశంపార్టీ మహిళావేతలు ఊరుకోరని చెప్పారు. అన్నగారి గౌరవానికి భంగం కలిగించే పనిచేస్తే తగిన గుణపాఠం చెబుతామని షేక్ రిజ్వానా హెచ్చరించారు.

### ఎన్టీఆర్ చనిపోగానే సూట్‌కేసులు సర్దుకున్న వ్యక్తి లపాకీ: షేక్ ఆషా

అన్న ఎన్టీ రామారావు చనిపోగానే సూట్ కేసులు సర్దుకున్న వ్యక్తి లక్ష్మీపార్వతి అని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మండిపడ్డారు. ఈ విషయాన్ని టీవీ5కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కూడా బహిర్గతపరిచినట్లు తెలిపారు. అన్న ఎన్టీఆర్ జీవితంలోకి వచ్చి పచ్చని కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసినట్లు తెలిపారు.

లక్ష్మీపార్వతి ధనదా హంతోనే ఎన్టీఆర్ జీవితంలోకి వచ్చారని నిప్పులు చెరిగారు. వీరగంధం, నందమూరి ఇంటిపేర్లు పెట్టుకున్న లక్ష్మీపార్వతి ప్రస్తుతం వైఎస్‌పేరు పెట్టుకున్నా ఆశ్చర్యం లేదన్నారు. జగన్.. లక్ష్మీ పార్వతిని పావుగా వాడుకుంటున్న విషయం జగత్ విదితమేనని చెప్పారు. ప్రధాన మంత్రి కావాల్సిన అన్న ఎన్టీరామారావు జీవితంలోకి ఒక రాక్షసిలా లక్ష్మీ పార్వతి ప్రవేశించారని మండిపడ్డారు. ఎన్టీ రామారావుపై ఏమాత్రం గౌరవం, అభిమానం ఉన్నా వెంటనే ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలను లక్ష్మీపార్వతి వెనక్కి తీసుకోవాలని షేక్ ఆషా డిమాండ్ చేశారు.

# బొత్స ఉత్తరాంధ్రకు ఏం తెచ్చారో చెప్పాలి

- మేము తలుచుకుంటే జగన్ ఇంట్లోనుంచి బయటకు రాలేడు
- మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి హెచ్చరిక



విశాఖపట్నం: బొత్స సత్యనారాయణ సీనియర్ పొలిటీషన్ అని, 20 ఏళ్ళుగా రాజకీయాలలో ఉన్నారని, ఈ మూడున్నర ఏళ్ళుగా ఉత్తరాంధ్రకు ఏమేమి తెచ్చారో చెప్పాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ ఎంపీ పనులు మీ ఖాతాలో వేసుకున్నారని మండిపడ్డారు. 7 వేల ఎకరాల అచ్యుతాపురం ఎస్ఈజెడ్, 3500 ఎకరాల పరవాడ ఫార్మాసిటీ, విశాఖ హెచ్ఎస్‌బీసీ, విశాఖ స్మార్ట్ సిటీ, అనకాపల్లి నుంచి ఆనందపురం ఆరు లైన్లు, సీలా నగర్ నుంచి సబ్బవరం నాలుగు లైన్లు,విశాఖ బీచ్‌లో నాలుగు లైన్లు టీడీపీ హయాంలో వచ్చినవేనని వివరించారు. సబ్బవరం మీదుగా ఒడిశాకు జాతీయ రహదారి, బీఆర్‌ఎస్, గంగవరం పోర్టు, పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం, ఏషియన్ పెయింట్స్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, సింహాద్రి వెయ్యి మెగావాట్స్...ఇవన్నీ టీడీపీప్రభుత్వం హయాంలో జరిగినవేనని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏం తెచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

మేముతలుచుకుంటే సీఎం జగన్మోహన్‌రెడ్డి ఇంట్లో నుంచి బయటకు రాలేడని హెచ్చరించారు. ఈ మూడేళ్ళలో విశాఖకు ఇచ్చిన నిధులు, అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని బండారు సత్యనారాయణ మూర్తి డిమాండ్ చేశారు.

**తనఖాపెట్టిన విశాఖ ఆస్తులు విడిపించాలి: వెలగపూడి**

తనఖాపెట్టిన విశాఖఆస్తులను విడిపించాలని, లేకపోతే బ్యాంకులు అమ్మేస్తాయని విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆందోళన వ్యక్తం చేశారు. వైఎస్ హయాంలో విశాఖలోని వుడా భూములు అమ్మి హైదరాబాద్‌లో ఖర్చుపెట్టినట్లు తెలిపారు.తండ్రి వైఎస్ నుంచి తనయుడు జగన్‌వరకు విశాఖ ఆస్తులు తనఖా పెట్టినట్లు చెప్పారు. తనఖా పెట్టిన ఆస్తులు విడిపిస్తే విశాఖను అభివృద్ధి చేసినట్లేనన్నారు. రాష్ట్రంలో ఏ నగరంలోనూ ఆస్తులు అమ్మలేదని చెప్పారు. ఒక్క విశాఖలోనే ఆస్తులు తనఖా పెట్టినట్లు తెలిపారు.

ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి బెదిరించి మరీ భూములు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఆ భూముల వైపు నుంచి మాస్టర్‌ప్లాన్ రోడ్లువేసుకున్నట్లు తెలిపారు. మూడు రాజధానుల బిల్లు అసెంబ్లీలో విత్ డ్రా చేసుకుని, ఇప్పుడు మళ్లీ దాని గురించి మాట్లాడుతున్నారన్నారు. హుద్‌హుద్ తుఫాన్ సమయంలో చంద్రబాబు ఇక్కడే ఉండి సేవలు చేసిన విషయం గుర్తు చేశారు. ఈ వైసీపీ నేతలు ఆ సమయంలో ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. విశాఖలో యువతను డ్రగ్స్‌కు బానిస చేస్తున్నారని వెలగపూడి రామకృష్ణబాబు మండిపడ్డారు.

**విశాఖను గంజాయికి రాజధానిని చేశారు: పల్లా శ్రీనివాసరావు**

విశాఖను గంజాయికి రాజధానిని చేసి, జాతీయస్థాయిలో పెద్ద పేరు తెచ్చారని టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు.బెస్ట్ క్వాలిటీ గంజాయి విశాఖలో దొరుకుతుందని ప్రచారం అవుతోందన్నారు. మూడేళ్ళ నుంచి ఇక్కడ అన్నిదోచుకున్నారని మండిపడ్డారు.విశాఖకు ఏంచేశారో వైసీపీ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేయడం సాధ్యం కాదని పల్లా శ్రీనివాసరావు చెప్పారు.

ఈ సమావేశంలో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు, విశాఖ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్,ఎల్లపు శ్రీనివాసరావు,బుగత సత్యనారాయణ, మద్దిల రాజశేఖర్, నడిగట్ల శంకరరావు, సారిపల్లి మహేష్, సెల్వరాజ్, సూరిబాబు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ బ్రోకర్లు ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశం

వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని రియల్ ఎస్టేట్ బ్రోకర్లు పెట్టినట్లు టీడీపీ విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి తెలిపారు. నిజంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి కావాలంటే పోలవరం కాలువలు పూర్తిచేయాలని చెప్పారు. పోల వరంపై రకరకాల రిపోర్టులు ఇవ్వడం వల్ల కేంద్రం రూ.8 వేల కోట్లు మంచి ఇవ్వం అని చెప్పినట్లు తెలి పారు.పోలవరం 45.72మీటర్లు నింపకట్టాలని, అప్పు డే న్యాయం జరుగుతుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సు జల స్రవంతి పూర్తిచేసి ఉత్తరాంధ్రకు న్యాయం చేయాలని గండి బాబ్జి డిమాండ్ చేశారు.



## ఎన్టీఆర్‌ను కించపరిస్తే సహించం

**దాడిశెట్టి రాజాకు చినరాజప్ప హెచ్చరిక**

పెద్దాపురం: మహానేత ఎన్టీఆర్‌పై అవాకులు చవాకులు పేలడం మానాలని, ఆయనను కించపరుస్తూ మాట్లాడితే సహించేదిలేదని తెలుగుదేశంపార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి,పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చి, స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరు తొలగించి చారిత్రక తప్పు చేసిన జగన్‌రెడ్డిని అతని కుటుంబ సభ్యులు సైతం ఛీ కొడుతున్నారని చెప్పారు. చరిత్ర తెలియని మంత్రులు జగన్ కేబినెట్‌లో ఉన్నారన్నారు. గీత దాటి ప్రవర్తిస్తున్న వారంతా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవడంతోపాటు ఎందుకు తప్పు చేశామా అని జీవితాంతం బాధపడటంఖాయమని హెచ్చరించారు.

## జగన్‌రెడ్డి డిక్లరేషన్ ఇచ్చి శ్రీవారిని దర్శించాలి

**టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనందసూర్య**



అమరావతి: తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి డిక్లరేషన్‌పై సంతకం పెట్టిన తర్వాతే స్వామివారి దర్శనానికి వెళ్లాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేమూరి ఆనందసూర్య డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డికి హిందూ ధర్మంపై, తిరుమల పవిత్రతపై ఏమాత్రం నమ్మకం ఉన్నా డిక్లరేషన్ ఇవ్వాలన్నారు. గతంలో ఎంతో మంది ప్రముఖులు డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతే స్వామివారిని దర్శించుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్‌రెడ్డి నిరాకరించడం తీవ్ర అభ్యంతరకరంగా పేర్కొన్నారు. అదే సమయంలో హైందవ సంప్రదాయం ప్రకారం సనాతన పూజా క్రతువులో పాల్గొన్నప్పుడు ధర్మపత్నితో కలిసి వెళ్లడం ఆనవాయితీ అని తెలిపారు. కానీ, గత మూడున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి ఒక్కసారి కూడా తన భార్యతో కలిసి వైవదర్శనానికి వెళ్లినదాఖలాలు లేవన్నారు. ఇది ముమ్మాటికీ హైందవ ధర్మాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు.అందువలన పవిత్ర దుర్గా నవరాత్రుల సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమానికి డిక్లరేషన్ ఇవ్వకుండా వెళ్తే హిందూ ధర్మాన్ని అవమానించడమేనన్నారు. డిక్లరేషన్ ఇచ్చిన తర్వాతనే స్వామివారికి పట్టు వస్త్రాలు ఇవ్వాలని వేమూరి ఆనంద సూర్య డిమాండ్ చేశారు.

# మీడియా ప్రతినిధిపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గం

- మీ దోపిడీలను, దందాలను వెలికితీస్తే చంపేస్తారా?
- దాడులు, బెదిరింపులతో జర్నలిస్టుల గొంతు నొక్కలేరు
- టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు



వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించిన వారిపై, వైసీపీ నేతల అవినీతిని వెలికి తీసిన జర్నలిస్టులపై వైసీపీ రౌడీలు దాడులు, దౌర్జన్యాలకు తెగబడుతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ కర్నూలు జిల్లా ఆలూరులో మీడియా ప్రతినిధిపై మంత్రి జయరామ్ వర్గీయుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. పట్టపగలు వాహనంతో అడ్డగించి చంపేందుకు ప్రయత్నించారంటే వైసీపీ గూండాలు ఎంత బరి తెగించి వ్యవహరిస్తున్నారో అర్థమౌతోంది. మంత్రి గుమ్మనూరు జయరాం అధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గంలో పేకాట,మట్కా, గుండాట వంటి జూద క్రీడలు నిర్వహించడంతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం స్మగ్లింగ్ చేసి ఏరులై పారిస్తున్నారు. ఇవన్నీ ప్రజలకు తెలిసిన నగ్నసత్యాలు. వీటిపై వార్తలు రాస్తే చంపుతారా? వైసీపీ నేతల దందాలు, భూకబ్జాలు, దోపిడీలపై వార్తలు రాయకూడదా? మీరు ప్రజలను, సహజ వనరుల్ని దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోవాలా? దాడులు, బెదిరింపులతో జర్నలిస్టులను భయపెట్టలేరు. వైసీపీ అరాచక పాలనను తరిమికొట్టేందుకు జర్నలిస్టులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మీడియా ప్రతినిధిపై హత్యాయత్నం చేసిన మంత్రి జయరాం అనుచరులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# దాడిశెట్టి రాజా మంత్రిగా అనర్హుడు

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి

అనపర్తి: రాష్ట్ర మంత్రి దాడిశెట్టి రాజా ఆ పదవికి అనర్హుడని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుని ఉద్దేశించి దాడిశెట్టి రాజా అనుచితమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్టీఆర్ చేతకాని వ్యక్తి అని దాడిశెట్టి రాజా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీ నేతలు సైకోలుగా తయారయ్యారు. సైకో ముఖ్యమంత్రి దగ్గర ప్రాపకం పొందాలంటే వీళ్ళు కూడా సైకోలుగా తయారవాల్సిన అవసరం ఉంది. ఆంధ్రుల ఆత్మ గౌరవం కాపాడటం కోసం తెలుగుదేశంపార్టీని స్థాపించి 9నెలల్లో అధికారాన్ని కైవసం చేసుకున్న యుగపురుషుడు ఎన్టీఆర్. అదే విధంగా నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం భారతదేశంలో ఒక చరిత్ర సృష్టించింది. అటువంటి మహానుభావుడు గురించి పిచ్చి ప్రేలాపన పేలడం దాడిశెట్టి రాజా గారికి తగదని రామకృష్ణారెడ్డి హితవు పలికారు.



### నిధులిస్తామంటున్నా
# ప్రతిపాదనలు లేవు!

## జగన్‌రెడ్డి సర్కారుపై కేంద్రమంత్రి అసంతృప్తి

అమరావతి: కేంద్రం అమలుచేస్తున్న పథకాల్లో కొన్నింటిని మాత్రమే ఏపీ సర్కార్ అమలు చేస్తోంది... కొన్ని పథకాలకు సంబంధించి అసలు ప్రతిపాదనలే పంపలేదని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయ మంత్రి ఎ.నారాయణస్వామి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశారు.

సోమవారం అమరావతి సచివాలయం ఐదో బ్లాక్‌లో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమావేశమై శాఖల వారీగా అమలు చేస్తున్న ఎస్.సి.కార్యాచరణ ప్రణాళికల అమలు తీరును ఆయన సమీక్షించారు. నిధులిస్తామన్నా తీసుకోవడానికి ఏపీకి అభ్యంతరం ఏంటని కేంద్ర మంత్రి రాష్ట్రప్రభుత్వ అధికారులను నిలదీశారు. కేంద్రప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారులకే అందిస్తోంది... ఆయుష్మాన్ భారత్ కార్డులు ఏపీలో ఇవ్వడం లేదన్నారు. జల్ జీవన్ మిషన్ అమలు సరిగాలేదని అన్నారు. రేషన్ షాపుల్లో ప్రధాని ఫోటో పెట్టడానికి అభ్యంతరం ఏమిటని కేంద్ర మంత్రి నారాయణస్వామి ప్రశ్నించారు. కేంద్ర మంత్రి అడిగిన ఏ ఒక్క ప్రశ్నకు రాష్ట్ర ప్రభుత్వ అధికారుల వద్ద సమాధానం లేకపోవడంతో ఆయన ముందు దోషులుగా నీళ్ళు నములుతూ కూర్చున్నారు.

# ఎంగిలిమెతులకుల కోసం సిగ్గులేని ప్రకటన చేసిన లక్ష్మీపార్వతి

## ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపాటు

రాజమండ్రి: ఎంగిలి మెతుకుల కోసం లక్ష్మీపార్వతి సిగ్గులేని ప్రకటన చేసినట్లు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాకు ఒక వీడియో విడుదల చేశారు. చారిత్రక ప్రసిద్ధులు నందమూరి తారక రామారావు ఖ్యాతిని ఇనుమడింపజేయాల్సిన వ్యక్తులే అపఖ్యాతిపాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన పేరుకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటున్నారన్నారు. ఆయన గురించి తప్పుగా మాట్లాడుతుంటే సమర్థిస్తున్నారని చెప్పారు. ఇది ఎలాంటి తప్పిదమో లక్ష్మీపార్వతితోపాటు ఎన్టీఆర్ అభిమానులు అర్థం చేసుకోవాలన్నారు. మంత్రి దాడిశెట్టి రాజా బరితెగించి మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధి కుక్కలా బిహేవ్ చేశారని మండిపడ్డారు. అన్న నందమూరి



తారక రామారావు గురించి అసభ్యకర పదజాలం వాడారని తప్పుపట్టారు. ఆయన అసమర్థుడు, చేతకానివాడని మాట్లాడటం అవివేకమన్నారు. ఇంతగా బరితెగించి మాట్లాడుతుంటే ఇంకా వైసీపీలో ఎలా మనగలుగుతోందో లక్ష్మీపార్వతి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష్మీపార్వతి సిగ్గు లేకుండా ఎన్టీఆర్ పేరు మార్పును ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. మూడున్నర సంవత్సరాలుగా జగన్ తెలుగుకు గ్రహణం పట్టించారని ధ్వజమెత్తారు. కళలు, సాంస్కృతిక వైభవానికి మంగళంపాడారన్నారు. రాష్ట్రంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేవే లేవని చెప్పారు. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ప్లేటు ఫిరాయించాడని విమర్శించారు. రాజీనామా చేసి వెనక్కి తగ్గాడన్నారు. అధికార భాషా సంఘం అధ్యక్షుడిగా ఆయన ఏం సాధించారో ప్రజలకు చెప్పాలన్నారు. జీత భత్యాలు లక్షల్లో పుచ్చుకొని రాష్ట్రాన్ని ఏం ఉద్ధరించారో, భాషకి ఏమి చేశారో చెప్పాలని బుచ్చయ్య చౌదరి డిమాండ్ చేశారు.




# రాజస్థాన్‌లో రాజకీయ సంక్షోభం

## కాంగ్రెస్ అధ్యక్ష పదవికి గెహ్లాట్ పోటీ చేసే అవకాశాలు తక్కువ



న్యూఢిల్లీ, జైపూర్: రాజస్థాన్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు ప్రకటించడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. అశోక్ గెహ్లాట్ అభ్యర్థిత్వం పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం ఆసక్తి చూపుతోంది. అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలిస్తే సచిన్ పైలట్‌ను రాజస్థాన్ సీఎం చేయాలని అధిష్ఠానం అనుకుంది. అయితే ఈ ప్రక్రియ సజావుగా సాగడం లేదు. అశోక్ గెహ్లాట్ మద్దతుదారులంతా స్పీకర్ సీపీ జోషిని సీఎం చేయాలన్న భావనతో ఉన్నారు. రాజస్థాన్‌లో పరిస్థితులు చక్కదిద్దేందుకు అధిష్ఠానం సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, అజయ్ మాకెన్‌లను పంపింది. గెహ్లాట్ వర్గీయులకే సీఎం పదవి కట్టబెట్టాలని డిమాండ్ చేస్తూ 80మందికి పైగా ఆయన వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ స్పీకర్ సీపీ జోషికి ఆదివారం రాజీనామా లేఖలు అందజేశారు. పరిస్థితిని చక్కదిద్దడం మల్లికార్జున్ ఖర్గే, అజయ్ మాకెన్‌ల వల్ల కాలేదు. దాంతో అధిష్ఠానం వారిని వెనక్కు పిలిపించింది. చివరకు జైపూర్ నుంచి సీన్ హస్తినకు చేరింది. గెహ్లాట్, పైలట్ వర్గీయుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్ నాథ్‌ను నియమించింది. కమల్ నాథ్ ఢిల్లీలో అధిష్ఠానంతో చర్చలు జరిపిన తరువాత జైపూర్ వెళతారు. మహారాష్ట్రలో రాజకీయ సంక్షోభం సమయంలో కూడా అక్కడ ఏఐసీసీ పరిశీలకుడిగా పార్టీ అధిష్ఠానం కమల్‌నాథ్‌నే నియమించింది.

**కాంగ్రెస్ అధ్యక్ష పదవికి గెహ్లాట్ పోటీ చేసే అవకాశాలు తక్కువ**

ఈ నేపథ్యంలో అశోక్ గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసేఅవకాశాలు చాలా తక్కువని తెలుస్తోంది. గెహ్లాట్‌ను కాంగ్రెస్ అధ్యక్ష పదవి పోటీ నుంచి తప్పించాలని పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీని పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక పాత్ర పోషించే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు కోరడంతో గెహ్లాట్ పోటీ చేసే అవకాశ ఉండదని భావిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో గెహ్లాట్‌పై విశ్వాసం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించడం మంచిది కాదని,అగ్రనాయకత్వం ఆయన అభ్యర్థిత్వాన్ని పునరాలోచించుకోవాలని సీడబ్ల్యూసీ సోనియా గాంధీకి చెప్పినట్లు తెలుస్తోంది. కాగా,ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వర్గీయులు తమ వర్గం వారే సీఎం కావాలని కోరుకుంటున్నట్లు రాజస్థాన్ మంత్రి శాంతి ధరివాల్ ఒక వీడియో విడుదల చేశారు. అయితే, సోనియా గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నాదానిని తాముకట్టుబడి ఉంటామని చెప్పారు.

## దళిత పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి కేజ్రీవాల్ ఇంట్లో విందు



న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌కు చెందిన దళిత పారిశుద్ధ్య కార్మికుడు హర్ష్ సోలంకిని అతని కుటుంబంతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తన ఇంటికి భోజనానికి ఆహ్వానించారు. సోమవారం ఢిల్లీలోని తన ఇంటికి వచ్చిన సోలంకి కుటుంబానికి కేజ్రీవాల్ సాదర స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి భోజనం చేశారు. కేజ్రీవాల్ ఆహ్వానానికి సోలంకి కన్నీళ్లు పెట్టుకున్నారు. కేజ్రీవాల్ ఆయనను ఓదార్చి కుటుంబానికి జ్ఞాపిక అందజేశారు.

# కొత్త పార్టీ 'డెమొక్రటిక్ ఆజాద్' ఆవిర్భావం

## పార్టీ జెండా విడుదల చేసిన గులాంనబీ ఆజాద్

జమ్మూ: కాంగ్రెస్ పార్టీతో సుదీర్ఘ కాలం దాదాపు 52ఏళ్ల అనుబంధాన్ని తెగతెంపులు చేసుకుని బయటకు వచ్చిన సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి గులాంనబీ ఆజాద్ సోమవారం సొంత పార్టీని ప్రకటించారు. తన రాజకీయ పార్టీ పేరు 'డెమొక్రటిక్ ఆజాద్ పార్టీ' అని ఆయన మీడియాకు తెలిపారు. నీలం, తెలుపు, పసుపు మూడు రంగులతో కూడిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాలో మొదట నీలం, మధ్యలో తెలుపు, చివర పసుపు రంగులు ఉన్నాయి. జెండాలోని రంగుల గురించి ఆయన వివరించారు. పసుపు కొత్తదనానికి, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, తెలుపు శాంతికి చిహ్నం అని,నీలం స్వేచ్ఛకు, సముద్రంలోని లోతులు, అలాగే అనంతమైన ఎత్తులో ఉండే ఆకాశ పరిధికి చిహ్నమని తెలిపారు.






## యుఎస్ విజిల్‌బ్లోయర్ ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా పౌరసత్వం

మాస్కో: రహస్య పత్రాలు లీక్ చేసిన కేసులో యుఎస్ నుంచి పారిపోయిన ఎడ్వర్డ్ స్నోడెన్ (39)కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆ దేశ సర్వత్వాన్ని మంజూరుచేశారు. ఎడ్వర్డ్ స్నోడెన్ 2013లో రహస్య పత్రాలు లీక్ చేసిన తర్వాత రష్యాలో ఆశ్రయం పొందారు. నేషనల్ సెక్యూరిటీ ఏజెన్సీ రహస్య నిఘా కార్యకలాపాలను స్నోడెన్ బహిర్గతం చేశారన్న ఆరోపణలు వచ్చిన తొమ్మిదేళ్ల తర్వాత అమెరికా మాజీ ఇంటెలిజెన్స్ కాంట్రాక్టర్ ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం రష్యా పౌరసత్వాన్ని మంజూరు చేశారు. గూఢచర్యం ఆరోపణలపై క్రిమినల్ విచారణను ఎదుర్కొనేందుకు యుఎస్ అధికారులు సంవత్సరాలుగా ఆయనను యుఎస్ తీసుకు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా 72మంది విదేశాల్లో జన్మించిన వ్యక్తులకు పుతిన్ పౌరసత్వాన్ని ప్రదానం చేసే జాబితాలో స్నోడెన్ పేరును చేర్చారు. ఉక్రెయిన్ ఆక్రమిత ప్రాంతాల్లో రష్యా మొట్టమొదటి ప్రజాభిప్రాయ సేకరణను పుతిన్ ప్రకటించిన ఐదు రోజుల తర్వాత స్నోడెన్‌ను సైనికసేవ కోసం పిలుస్తా రా అని సోషల్ మీడియా వేదికగా కొంతమంది ఐరిష్ విస్లిలు పోస్టులతో పుతిన్‌ను ప్రశ్నించారు. స్నోడెన్ న్యాయవాది అనటోలి కుచెరెనా మాట్లాడుతూ అతను ఇంతకుముందు రష్యాసైన్యంలో పని చేయనందున అతనిని పిలవలేమని చెప్పారు.

## రాణిగారి పెంపుడు కుక్కలకు గిరాకీ!?

### కోర్గిస్ జాతి శునకాలపై లండన్ వాసుల ఆసక్తి



లండన్: ఇటీవల కన్నుమూసిన క్వీన్ ఎలిజబెత్‌కు ఇష్టమైన కోర్గి డాగ్స్‌కు ఆమె మరణం తర్వాత డిమాండ్ ఏర్పడింది. రాణిగారి పెంపుడు కుక్కల్లో ఒకటైన కోర్గి జాతి డాగ్ ఒకటి మంచి ధర పలికింది. దివంగత క్వీన్ ఎలిజబెత్ ఇష్టపడే కుక్కల్లో ఒకటైన కార్గిస్ జాతి డాగ్స్ ధరలు క్వీన్ అంత్యక్రియల తర్వాత కొత్త గరిష్ఠాలకు చేరినట్లు యుకెలోని అతిపెద్ద పెంపుడు జంతువుల మార్కెట్ సోమవారం తెలిపింది. గతవారం ఈ సమయంతో పోల్చినప్పుడు కోర్గిస్ కోసం రోజువారీ శోధనల పరిమాణం పది రెట్లు ఎక్కువగా ఉందని మార్కెట్ ప్రముఖుడు ఒకరు తెలిపారు.

రాణిగారి కుక్క కార్గిస్ ఆమె సేవకులందరిలో అత్యంత విశ్వాసపాత్రమైనది. రాణి ఎలిజబెత్ బతికి ఉన్న సమయంలో చిన్నగా ఇసుక-రంగులో ఉన్న కుక్కలు సూటి చెవులతో రాణి ఆస్థానంలో వీఐపీగా ఉండేవి. గది నుండి గదికి ఆమెను అనుసరిస్తూ అధికార ఫోటోల్లో హాల్ చల్ చేసేవి.

2012 లండన్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకల కోసం రాణితో చిత్రీకరించిన స్పూఫ్ జేమ్స్ బాండ్ క్లిప్‌లో వాటికి కీలక గుర్తింపు లభించింది. రాణి ఎలిజబెత్ తన మరణం తర్వాత పెంపుడు కుక్కలను అనాథలుగా వదిలివేయకూడదని భావించి తన 90వ ఏట కార్గిస్‌ను పెంచడం మానేసింది.

అయినప్పటికీ రాణి చివరిక్షణాల వరకు డోర్గిస్, డాచ్‌షండ్ అనే కార్గిస్ జాతి కుక్కలు ఆమెతోనే ఉన్నాయి. రాణి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కుక్కల ప్రేమికురాలు... నిజంగా మన దేశం వాటి కుక్కల పట్ల కలిగి ఉన్న ప్రేమ, ఆప్యాయతకు ప్రతీక" అని కెన్నెల్ క్లబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్క్ బీజ్లీ ఎఎఫ్ పి కి చెప్పారు. రాణి పద్దెనిమిదేళ్ల వయసులో ఆమె తండ్రి కింగ్ జార్జ్ VI ద్వారా తన మొదటి కోర్గి సుసాన్‌ను బహుమతిగా పొందారు. తర్వాత ఆమె వెల్ష్ పెంబ్రోక్ కోర్గిస్‌ను ప్రత్యేకించి పెంచుతున్నారు. రాణి తన కార్గిస్‌ని ఎంతగానో ఇష్టపడేది. 16వ శతాబ్దం నుండి బ్రిటిష్ రాచరిక పెంపుడు జంతువులపై రచయిత బ్రియాన్ హోయ్ రచించిన "పెట్స్ బై రాయల్ అపాయింట్‌మెంట్" ప్రకారం ఆమె రోజువారీ భోజనాన్ని వ్యక్తిగతంగా పర్యవేక్షించేది.

## కాలిఫోర్నియాలో కోమటి జయరాం జన్మదిన వేడుకలు

కాలిఫోర్నియా: 'తానా' అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అమెరికా ప్రతినిధిగా సేవలందించి ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అమెరికా విభాగం కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న కోమటి జయరాం జన్మదిన వేడుకలు కాలిఫోర్నియా బేఏరియాలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వాళ్లు 'శశి దొప్పలపూడి వ్యవసాయ క్షేత్రం'లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఏడాది ఒంగోలులో మహానాడు పండుగ తర్వాత ఆ స్ఫూర్తితో యుఎస్ వ్యాప్తంగా 'ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు' నిర్వహిస్తున్న జయరాం అమెరికాలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలని ప్రవాసాంధ్రులలోకి తీసుకువెళ్లడం ద్వారా చంద్రబాబు నాయుడు మన్ననలు పొందారు. జయరాంకి అత్యంత సన్నిహితులైన సుబ్బా యంత్రా... అమరావతిపై ఇటీవల ప్రముఖ జర్నలిస్టు 'కందుల రమేష్' రచించిన 'అమరావతి వివాదాలు-వాస్తవాలు' పుస్తకాన్ని ఇండియా నుండి తెప్పించి జయరాంకి బహూకరించారు.



ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ దొడ్డపనేని, కళ్యాణ్ కోట, లక్ష్మణ్ పరుచూరి, ప్రొఫెసర్ ఆంజనేయులు, శశి దొప్పలపూడి, వియోన్ జోయపాటి, కోటేశ్వర రావు వెరుకూరి, గుంటూరు మిర్చియార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ టీడీపీ మీడియా, గిద్దలూరు చైర్మన్ ఎల్విఎస్ఆర్కె ప్రసాద్, స్వరూప్ వాసిరెడ్డి, భక్త బల్లా, చంద్ర గుంటుపల్లి, వెంకట్ కోగంటి, రజనీకాంత్ కాకర్ల, వెంకట్ కోడూరి, గంగ కోమటి, సతీష్ బోళ్ల, విజయ ఆసూరి, శ్రీలు వెలిగేటి, శ్రీదేవి, భాస్కర్ వల్లభనేని, రామ్ తోట, వీరు ఉప్పల, రమేష్ కొండా, కళ్యాణ్ కట్టమూరి, ప్రసాద్ మంగిన, గోకుల్ రాచిరాజు, భరత్ ముప్పిరాల, సుధీర్ ఉన్నం, విజయకృష్ణ గుమ్మడి, వెంకట్ అడుసుమిల్లి, తిరుపతి రావు, బెజవాడ శ్రీను, వీరబాబు, శ్రీధర్ దాసా, సూర్య కోటప్రోలు, సురేష్ ద్రోణవల్లి, కాసి సుంకర, సురేష్ రెడ్డి,సందీప్ ఇంటూరి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలని స్పందనలో ఫిర్యాదు

- జంగారెడ్డిగూడెం మండల టీడీపీ నేతల డిమాండ్




జంగారెడ్డిగూడెం: ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల టీడీపీ అధ్యక్షులు సాయిల సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రేణులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో అరాచకం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. జగన్‌రెడ్డి పాలనలో ఆర్ అండ్ బీ రోడ్లు అధ్వానంగా మారాయని ఫలితంగా ప్రజలు రోడ్లపై ప్రయాణించాలంటే భయపడే రోజులు వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు, పులమోలు బాబూరావు, సింహాద్రి రవి, బోగవల్లి రత్నాజీ, షేక్ పెంటు సాహెబ్, పెరుబోయిన జగ్గారావు, వెలగని సత్తిబాబు, తానంకి వీరభద్రరావు, బైరెడ్డి చిన్ని కృష్ణ, నడిపూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అంతిమ విజయం అమరావతి రైతులదే

- పాదయాత్రకు సంఘీభావం ప్రకటించిన పలువురు టీడీపీ నేతలు



దెందులూరు: ఒకే రాష్ట్రం ఒకే రాజధాని అనే నినాదంతో సాగుతున్న అమరావతి రైతుల పాదయాత్ర విజయవంతం కావాలని ఉమ్మడి ఏలూరు జిల్లా టీడీపీ నేతలు ఆకాంక్షించారు. సోమవారం ఏలూరు జిల్లా కొనికిలో ప్రారంభమైన అమరావతి రైతుల మహాపాదయాత్రకు వారు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి నడిచారు. అభివృద్ధి చేయడం చేతగాక ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టులో రైతులకు తీర్పు అనుకూలంగా వచ్చినప్పటికీ, సుప్రీంకోర్టుకులో పిటిషన్ వేయడం దుర్మార్గమన్నారు. అంతిమ విజయం అమరావతి రైతులదేననే విషయాన్ని వైసీపీ ప్రభుత్వం మర్చిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, పాలకొల్లు శాసనసభ్యులు నిమ్మల రామానాయుడు, ఉండి శాసనసభ్యులు రామరాజు, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు కె.ఎస్ జవహర్, ఏలూరు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు బడేటి రాధాకృష్ణ, నూజివీడు టీడీపీ బాధ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపు చారిత్రక తప్పిదం

- లేపాక్షిలో టీడీపీ శ్రేణుల నిరసన



హిందూపురం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండిస్తూ లేపాక్షి మండల టీడీపీ నేతలు నిరసన వ్యక్తం చేశారు. లేపాక్షిలో ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఆనాడు దేశంలోనే మొదటిసారిగా హెల్త్ యూనివర్సిటీని ఎన్టీఆర్ నెలకొల్పారని అనంతరం చంద్రబాబు ఎన్టీఆర్ పేరును హెల్త్ యూనివర్సిటీకి పెట్టడం జరిగిందన్నారు. ఎప్పుడో 25 సంవత్సరాల క్రితం పెట్టిన పేరును జగన్‌రెడ్డి ఇప్పుడు తొలగించి తన తండ్రి పేరు పెట్టుకోవడం దుర్మార్గమన్నారు. వెంటనే పేరు మార్పుపై ప్రభుత్వం స్పందించి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పుపై నిరాహార దీక్ష



మచిలీపట్నం: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీని వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడాన్ని నిరసిస్తూ మచిలీపట్నం నియోజకవర్గంలో టీడీపీ నేతలు, ఎన్టీఆర్ అభిమానులు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష చేపట్టిన వారికి మాజీమంత్రి కొల్లు రవీంద్ర సంఘీభావం తెలిపారు. ఎన్టీఆర్‌పేరు తొలగించడం దుర్మార్గమని, వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు ఏర్పాటు

- నెల్లూరు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపీ శ్రేణులు



నెల్లూరు: ఎక్సైజ్ శాఖ అధికారుల నిబంధనలకు విరుద్ధంగా నెల్లూరు నగరంలో బార్లకు లైసెన్స్ ఇస్తున్నారని, గుడి, బడి వంటి పవిత్రమైన ప్రాంతాల్లో బార్ షాపులు ఉండకూడదనే నిబంధనలకు అధికారులు తూట్లు పొడుస్తూ నగరంలోని 34వ డివిజన్ పద్మావతి సెంటర్‌లో బార్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబుకి టీడీపీ శ్రేణులు ఫిర్యాదు చేశారు. ప్రశాంత వాతావరణంగా ఉన్న ప్రాంతంలో బార్ షాప్ తెరవడం దారుణమన్నారు. బార్ ఏర్పాటును వ్యతిరేకించిన స్థానికులను బార్ యజమానులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫలితంగా ఫిర్యాదు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. నెల్లూరులో నగరం విచ్చలవిడిగా బార్లు మద్యం దుకాణాలు ఏర్పాటైపోయి అనేక ఘోరాలు జరుగుతున్నాయన్నారు. దీనిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నగర మైనార్టీ అధ్యక్షుడు 34 డివిజన్ ఇన్‌ఛార్జ్ సాబీర్‌ఖాన్, కనపర్తి గంగాధర్, సుబ్రహ్మణ్యం, అస్లాం గీతాకృష్ణ, ఇబ్రాయిల్, సాజిద్ రబ్బాని, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే రాజధాని

- అమరావతి రైతులకు సంఘీభావం తెలిపిన బొరగం శ్రీనివాసులు



పోలవరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి ఉండాలని, ఒకే రాష్ట్రం ఒకే రాజధాని నినాదంతో రైతులు, మహిళలు, రైతు కూలీలు చేస్తున్న పాదయాత్ర సోమవారం ఏలూరు జిల్లా, దెందులూరు నియోజకవర్గం కొనికి నుండి ప్రారంభమైన సందర్భంగా పోలవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు సంఘీభావం తెలిపారు. అనంతరం రైతులతో కలిసి ఆయన పాదయాత్రలో పాల్గొన్నారు. రాజధాని అమరావతే రాష్ట్రానికి ఏకైక రాజధాని అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


420ని మార్చి
జగన్20
అని పెట్టుకో..
బటన్ నొక్కింది
16 మెడికల్ కాలేజీలకి
కేంద్రాన్ని అనుమతులు అడిగింది
7 మెడికల్ కాలేజీలకి
కేంద్ర ప్రభుత్వం
అమోదించింది
కేవలం 3 కాలేజీలకి
పనులు జరుగుతుంది
కేవలం 1 కాలేజీకి
RTI MATTER
Andhra Pradesh
5 Piduguralla Approved
6 Paderu Approved
7 Machilipatanam Approved
ప్రచారం మాత్రం
మా వాడు 20 మెడికల్
కాలేజీలు కట్టేసాడని


ఎన్టీఆర్ కు అవమానం
తెలుగుజాతికి అవమానం
ఆరోగ్య వర్సిటీకి
ఎన్టీఆర్ పేరు తొలగింపు
హెల్త్ యూనివర్సిటీ
పేరు మార్పును వ్యతిరేకిద్దాం
తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని
కాపాడుకుందాం
ఎన్టీఆర్ పేరు తొలగింపు పై
జగన్ రెడ్డికి
నిరసన తెలిపేందుకు
+91 92612 92612
నెంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వండి చాలు!!
+91 92612 92612


సరస్వతి పవర్ ఇండస్ట్రీకి
జీవితకాలం నీటి కేటాయింపులు
ఎయిమ్స్‌కు మాత్రం
కేంద్రం లేఖ రాసినా దిక్కు లేదు
సరస్వతి పవర్ ఇండస్ట్రీకి
జీవితకాలం నీటి కేటాయింపులు
ఎయిమ్స్‌కు చుక్కలు చూపిస్తున్నారు
• సొంత కంపెనీలకు అయితే 50 యేళ్ళు వందేళ్ళు
• లిక్కర్ కంపెనీలకు కావాల్సినన్ని నీళ్ళు
• కానీ ప్రతిష్టాత్మక మంగళగిరి
ఎయిమ్స్ ఆసుపత్రికి మాత్రం నీళ్లివ్వడంట
అసెంబ్లీలో అబద్దాలు ఆడటం కాదు జగన్ రెడ్డీ
జనం కోసం ఏదైనా చెయ్యి!